# రాము రోదన

శ్రీ జి. వి. రంగయ్య

ఏమిటా వినురు? ఛీ....ఛీ....ఆడదైంతర్వాత సిగ్గుండక్కర్లా? పమిట జారిపోతున్న దనే సంగతి తెలియక్కర్లా? ఇంతమంది మొగవాళ్ళ మధ్య ...ఏమిటా విరుపులు?" అంటూ రాము చీదరించుకుంటున్నాడు.

ఏదో తన బంగారం మాయమైనట్టు, ఖిన్నుడై, కండ్లను ఆకాశానికి వప్పచెప్పి—బహూశ దేవతలు సిడిమెఱపిని సహాయం చేస్తారని కాబోలు—కాలేజి వరాండాలోని స్తంభానికానుకొని నిల బడ్డాడు.

నేను వెళ్ళి మేల్కొలిపినంతవరకు—రాము తనతోటివాళ్ళు చేస్తున్న చేష్టలను క్షమించమని తదేకధ్యానంతో వేడుకుంటున్న జపంలోనుండి బయటపడలేకపోయాడు.

బయటపడీపడటంతోనే, వెధవవాతావరణానికి తట్టుకోలేక 'పోయాదేమో, అతని పవిత్రమైన మనస్సు తహతహలాడింది. పరిశుభ్రమైన కళ్ళ వేగము అలికిడిచేష్టలను సహించలేక, దేశాన్ని, సంఘాన్ని మకిలిచేస్తున్న వేషాలను తిట్టడం ప్రారంభించాడు. నోరుకూడ, కష్టమనక, అతనితో కదలింది.

"అందుకే మనపెద్దవాళ్ళు వీళ్ళకు చదువు అక్కర్లేదంటారు. చదివి వీళ్ళుచేసేదేమిటి? ఇందాక చూశావుగా," అని ప్రశ్నించాడు.

"ఏమిట్రా అది"? తెలియనట్టు విశ్వబ్ధత వహించాను.

"ఏమిటా? ఏడిశినట్టేవుంది నీగోల. ఇంతసేపు నుండి నేచెప్పేదేమిటి—నువ్వు వినేదేమిటి? నువ్వు చూచేదేమిటి?"

"విసురుగాపోతుంది, పమిట జారిందా?.... తొందరలో...."

"తొందర! తొందరగాదు నిర్లక్ష్యము."

"రాము; తెలియకడుగుతా—నీ కెందుకంత లక్ష్యంరా? జారిందనుకో—అంత నిదానించి నువ్వు పరిశీలించటం దేనికి? అందరిలా నువ్వు పిదారినపోకూడదూ?" అని పూరుకున్నాను.

రాము మాట్లాడలేకపోయాడు. ఈసారి నోరు [illegible]డ సమ్మెచేసింది. నోరుకూడ గ్రహించి వుంటుంది, తనుచేస్తున్న పని తప్పని. భావాలతో నిండిన మానవుడు వాటిని వక్రమార్గంలోపెట్టి, కాలప్రవాహాని కడ్డుపడి మనుష్యుల నోళ్ళకు తాళాలు వేద్దామనుకుంటే, అతనికి తెలియకుండానే అతనినోరు సమ్మెచేస్తుంది. పాపం! అప్పటి వారి మనోవేదనను మనం చూడలేముగాని, కొంచ మాలోచించి సానుభూతి కన్పరుస్తే....ఇంకేమన్నా వుందా?....ద్రవిస్తున్న హృదయం మళ్ళా రాయి అవుతుంది. సక్రమమైన మార్గంలో నడిచేటట్టు కన్పడే, అతనిభావాలు బిగుసుకొనిపోతవి. కారణం: అతని పట్టు జారిపోతున్నదనే కుచ్చితభావం. కాలమెందుకు తనపంథాను త్రొక్కదనే తీవ్రమైనకోర్కె, దీనిఫలితంగా, తనకి కన్పడే ఓటమి. 'ఉక్రోషం' యింకా ఎక్కువవుతుంది. ఈర్ష్య పెరుగుతుంది. చెయ్యందిచ్చి, ఒడ్డుకుతెచ్చేవాణ్ణి కూడా, ముంచేస్తాగు. ఈ ఆలోచనలతో సంభాషణ ముగించి మళ్ళా సమయం దొరక్కపోదనే నిశ్చయంతో వచ్చేశా.

ఆరోజునుండి వింటున్నా రాముఅభిప్రాయాలు. ఆదినంనుండి చూస్తున్నా—రాముచేష్టలు పోనీ—సంస్కృతిలేదా అంటే—ప్రపంచానికి బి. ఏ. చదువుతున్నాడు. అంతటి రాము, యింతకుచ్చితపు భావాలకు బానిస అవటం నాకు చాల ఆశ్చర్యం, విచారంవేసింది. ఇంకా ఎవ్వతో మాతాత యిల్లా అన్నారు. మనపెద్దలు యిల్లాచెప్పారని దేవులాడు తాడు గాని, తనచుట్టు వాతావరణం ఎల్లావుందని చూచుకోడే? ప్రస్తుతపు అవస్థవల్ల మనకు లాభము లేక నష్టము అని ఆలోచించడే? ఎందుకు ఆలోచిస్తాడు? ఒకవైపు మూఢవిశ్వాసాలు తన్నులాడిస్తుంటే, కాలానికి మార్పుకి అడ్డుపడటమే అతని ప్రధాన లక్ష్యంగా భావిస్తాడు. తన సంస్కృతిని మరుస్తాడు. తను చదువుకొన్న సూత్రాలను నష్టేటముంచుతాడుగాని, అది అనాగరికులకు చిహ్నమని వూహించలేడు.

ఒక్కొక్కమారు రామునిచూస్తుంటే, చివరకు అనాగరికజాతులైన, అని నా యిల్లా ప్రవర్తిస్తారా సందేహము. 'మార్పు, మార్పు' అని ఘోషిస్తున్న యీరోజుల్లో 'వద్దు, వద్దు' అనేశబ్దాలు. ఎంతహాని చేస్తవో ఆలోచించరు—రాము తరగతివాళ్ళు 'సంపూర్ణ స్వాతంత్రము మాకుకావాలి' అంటూ జాతీయభారతి పోరాడుతున్నప్పుడు, డబ్బుకాశపడి, తమ జాతీయతను క్రుంగబెట్టుకొని, వ్యక్తిత్వాన్ని చంపుకొని, అప్పుడప్పుడు తలలు పైకెత్తుతూ, సలహాలిచ్చే, భారతీయ శూరశిఖామణులవలె వున్నది వీళ్ళ సంగతి!

మార్పులేనిది నాగరికత అనిపించుకోదనే సంగతి వీళ్ళకు తెలియదు. నాగరికత వృద్ధిపరచాలని మనుష్యుడు ప్రయత్నింస్తాడని, వీళ్ళు మరుస్తున్నారు. అల్లా నాగరికత ఒక అడుగు ముందు వేసిననాడు, సంఘంలో, దేశంలో, ప్రపంచంలో, ఒకమార్పు జరిగితీరుతుంది. దాన్ని వీళ్ళు ఆపలేరు. పోని ఆ ప్రయత్నిస్తే ఎవరికి లాభం?

సంఘానికి లాభం, కాలంమారడానికి యింకా అనుకూలపరిస్థితులేర్పడతవి. వాటిని వీరు ఆలోచించరు. పోని వాళ్ల వాళ్ళ మూఢవిశ్వాసాలతో సంఘంలో ఒకభాగాన్ని అల్లా అణగత్రొక్కప్రయత్నిస్తే—తక్కినవాళ్ల అల్లా ప్రయత్నించవలసిందేనా?

సంఘమంటే, మగవాళ్ళతోనే కూడివుండదు. స్త్రీపురుషుల కలయికలేనిదే సంఘమనేపేరు బయల్పడటానికి వీలులేదు. అల్లా యిద్దరిచేతుల మీద పోవలసిన సంఘంలో, "నువ్విల్లావుండు, అంతా నేచేస్తా"....అని పురుషుడు స్త్రీని మూఢురాలిగా తయారుచేస్తే ఎవరికి నష్టం?

సంఘానికి నష్టం. దేదీప్యంగా వెలగవలసిన దీపాన్ని, మూఢుడై, అధికారవాంఛతో ఆర్పేస్తున్నాడు—పురుషుడు. అటువంటప్పుడు—దీపం లేని యిల్లు ఏవిధంగా వుంటుంది? క్రమవిధానాన్ని తప్పి, ఐక్యతనశించి, అజ్ఞానాంధకారంలో పడిపోతుంది. సంఘరమ్యతపోతుంది. స్త్రీవిజ్ఞానం వికసించనిసంఘంలో, లోపాలకంతులేదు. సరసత కుంటుపడుతుంది. దయాదాక్షిణ్యాలను వెనుకదారిని పడతవి. ఫలితంగా సంఘంలో మోటుతనం మూడుమూర్తులా ప్రత్యక్షమవుతుంది. ఇవన్ని రాము తరగతివాళ్ళకు తెలుసు—కాని....

"నీకు సంఘపరిస్థితి తెలుసు-కాని మార్పంటే భయపడతావు. స్వార్థం నిన్ను త్రాడువేసి తన వైపులాక్కొంటుంది. ఆచారాలకు, మూఢనమ్మకాలకు......తెలుసు నీకు—కాని బానిసవవుతున్నావు. ఏంలాభం నీ చదువు'' అని అన్నాను.

కృష్ణదగ్గర కూర్చున్నాము. అనుకొని అంటే యింకా బాగుంటుందనుకుంటా. చల్లనినీటిలో మాపాదాలు ఆడుకుంటున్నాయి. ఎదురుగా కొండలు దానివెనుక ఆకాశపువింతచూపులు. వీటివల్లనైనా, రామహృదయంలో, మార్పుకల్గుతుందేమోనని ఆశించాను. అబ్బే! అంతభాగ్యమా!

"అయితే నాచదువు వృధా అన్నమాట. ఆడదానికి చదువు అనవసరం అనగానే, నాచదువు ఎగిరిపోతుందా?....వికటభావంతో నన్ను రాము ఎదుర్కొన్నాడు.

"ముమ్మాటికీ, వికాసాన్ని యివ్వనినీ చదువెందుకోయి?"

"వికసించలేదన్నమాట"....

"చాలా విచారిస్తున్నా. యీవిషయంలోమాత్రం సంఘంలో ఒకభాగమైన స్త్రీని—'నీకు చదువు అనవసరం' అనటంలో, ఆమెను బానిసనుచేస్తున్నావు. ఇదేనా నీ వికాసం? 20 వ శతాబ్దంలో నీవు నేర్చుకొన్న విషయాలు యివేనా?"

"చదువు అనవసరం అన్నానుగాని, అంతలో ఆమె స్వాతంత్ర్యంమాయమయి, బానిస ఎట్లాఅవుతుంది. తనుచేయవలసిన పని చేసుకొని, గృహాన్ని అలంకరిస్తే, అంతకన్నా స్త్రీకి స్వాతంత్రమా?"

"ఎల్లా గృహలక్ష్మి కాగలదు? గృహాన్ని ఏవిధంగా దిద్దాలో తెలియక, గృహంలో వున్న వాళ్ళని మూఢాచారాలకు బలిచేసి, కారణాలను విప్పిచెప్పకుండా, సంకుచితమార్గంలోవదలే, ఆమె లక్ష్మి ఎల్లా అవుతుంది? లక్ష్మీకళ ఆగృహానికి ఎట్లా వస్తుంది ?

"అయితే గృహలక్ష్మి అవదన్నమాట"

"కాదు, కాకపోగా గృహానికి వేరుపురుగవుతుంది. గృహంలో వాళ్ళవ్యక్తిత్వము నశింపజేసి, మార్పంటే భయపడేటట్టుచేస్తుంది. గుండె దిటవు పరచుకొని ముందడుగువేద్దామంటే, ఎందుకని అటంకపరుస్తుంది ఏమంటావు?" అని ప్రశ్నించాను.

సుశీల రావటంవల్ల రాము బయటపడ్డాడు.

"ఏమిటండీ విషయాలు" అని నన్ను పలకరించింది. ఇద్దరుసంభాషణలో యింకా సరిగాదిగనేలేదు. రాముని పరిచయం చేద్దామనుకుంటున్నా. అంతలో మమ్మల్ని చురచురచూస్తున్న రాము 'వెళ్తానురా' అంటూ గిర్రుమని తిరిగి, అతి వేగంతో గాలిని దూసుకుంటూ మాయమయ్యాడు.

"ఎవరండి అతను" అన్నది సుశీల.

''నామిత్రుడు రాము"

"అల్లావున్నారే?"

"ఏదో విషయం చర్చకు వచ్చింది. స్త్రీకి చదువు అనవసరం అంటాడతను. ఎందుకంటాను నేను, ఇదీ సంగతి"

"ఎందుకండి అంతకోపం ఆయనకి మామీద! మేమేమిచేసేమండి?"

"ఏంచేశారా—మాతోబాటు మీరు చదవడం దేనికి? చదివితే చదివినట్టుండక, మీకు జరుగుతున్న లోపాలను తెలుసుకోడం దేనికి? తెలుసుకొని దానికోసరం పోట్లాడటం దేనికి? అయినా! తెలియక అడుగుతాను—ఎందుకు మీకావిసురు" అన్నాను.

ఆపుకోలేక, ఒక్కపెట్టున కక్కింది సుశీల తనరత్నాల నవ్వుని! రత్నాలు రాలేయేమోనని వెదికాను; కాని అంతప్రమాదం సంభవించలేదు. చదువుకుంటుందికదు మరి! చదువుకోకపోతే జరిగేదేమో! అప్పుడేగా గృహానికి లక్ష్మి! మరి రాము రోదన ఆదేగా!


సర్వ మేహ రోగ సంహారి.

# ఎలిక్సరైన్

ధాతువృద్ధి కరణి

సంజీవికరణి అనబడు మళయాళ మహా మూలికలచే ఆయుర్వేదక్రమము ననుసరించి తయారింపబడిన దివ్యఔషధరాజము.



దీనికి పత్యముండదు, తినరుచికలది, రక్తమును శుద్ధీకరించి వృద్ధిచేయునది. శరీరమందు దళ, యెముకలు, నాడులు మొదలగువాటిని బలపరచుటలో అమృతతుల్యమగు సంజీవియనదగును. దీనివల్ల బహుకాలముగానుండు తెలుపు, మేహవెట్ట, దుర్నీరు మూలకాక, నరముల సడ్లింపు, లింగరణములు, మేహపడలు, దురద, గజ్జి, తీట, మలబద్ధము, అజీర్ణము, కాళ్లు చేతులు తీపు, నడుమునొప్పి, తల త్రిప్పుట, మూత్రవ్యాధి మొదలగు రోగములనుపోకార్చి, శరీరమందు క్రొత్తబలమును కలిగించి, భోగసౌఖ్యముల ననుభవించునట్టి యవ్వనత్వమును సంపాదింపగలది. దీనిని ఒకతూరి మావద్దనుండి రప్పించి సేవించిన దీని అపూర్వగుణము తెలుసునేకాని మేము యెక్కువగా వివరించి వ్రాయుటవల్ల నేమి ప్రయోజనమని ఇంతటితోనే నిలుపుకున్నాము, ఈ మహదౌషధమును విశేషదనవ్రయముచేత తయారింపబడినందుననున్ను, దీనికిగల అపారశక్తినిగురించిన్నీ దీనికీపేరు పెట్టనయితిమి.

దీనిని పురుషులు, స్త్రీలు, వృద్ధులు మొదలగువారు బుజించవచ్చును.

20. దినములు (40 పూటలకు) రాగల ఔషధము 1 కి. రూ. 2—4—0

ధనలక్ష్మి అండుకో.

నెం. 6 లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకారుపేట, మదరాసు.